## పోలీసులకు రివార్డులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందికి హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఎన్నికలను శాంతి యుతంగా జరపడంలో కృషి చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించి మరింత దృఢసంకల్పంతో, నిబద్ధతతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబర్చిన ఎలక్షన్‌సెల్, పోస్టల్ బ్యాలెట్ వింగ్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్, ఐటి కమ్యూనికేషన్, ఆర్మ్స్ సెక్షన్, మెయిన్ కంట్రోల్ రూమ్, ఐటి సెల్, ఐసి సిసి బిల్డింగ్ సిబ్బంది, శాంతి భద్రతల విభాగంకు చెందిన పలువురు పోలీసులను ఆయన సత్కరించారు.

## సమాజ భద్రతపై వినూత్న ప్రచారం



**ప్రజాపక్షం/హైదరాబాద్:**సమాజ భద్రతపై నగర పోలీసులు హైదరాబాద్ సిటీ సెకూయరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) సహకారంతో వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ప్రచార వాహనాలను శుక్రవారం బంజారహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) వద్ద కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ మొబైల్ వాహనాలలో ఆడియో, వీడియోల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తారు. సమాజంలో నేరాలను తగ్గించడంతో పాటు నేరాలు, భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ట్రాఫిక్ భద్రత, మహిళా సంక్షేమం, యాంటీ నార్కోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఫిజికల్ సెక్యూరిటీ వంటి క్లిష్టమైన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వాహనాలు దోహదపడతాయి. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..శాంతి భద్రతలు అదుపులో ఉన్న నగరాలు పారిశ్రామికంగా ముందుకు సాగుతాయని, శాంతి భద్రతలపై భరోసా కల్పించడం ద్వారా ప్రపంచ స్థాయి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయని తద్వారా నగరాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రచార వాహనాలను అందించిన మైండ్ స్పేస్ రహేజా సంస్థకు కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## త్వరలో ఐపిఎస్ అధికారుల బదిలీలు

### ఇటీవలే 28 మందిని బదిలీ చేసిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/హైదరాబాద్:**మరోసారి ఐపిఎస్ అధికారుల బదిలీ జాబిత సిద్ధమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటిసారిగా సోమవారం 28 ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఆయా జోన్‌లకు డిసిపిలు, జిల్లాలకు ఎస్‌పిలను నియమించింది. డిఐజి, ఐజి, అదనపు డిజి, డిజి స్థాయి ఐపిఎస్ అధికారుల బదిలీలు మాత్రం ఇంకా జరగలేదు. వీటిపై కూడా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. జాబిత సిద్ధం చేయాలని కూడా సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జాబిత రూపొందించడంలో ఉన్నతాధికారులు బిజీబిజీగా ఉన్నారు. త్వరలో ఐపిఎస్ అధికారుల బదిలీల రెండు జాబితా విడుదల కానుంది.

## రూపాదేవి మృతి దురదృష్టకరం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మరణం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే రూపాదేవి తనువు చాలించిడం దురదృష్టకరమని మంత్రి అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబానికి మంత్రి సురేఖ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## టెక్టోరోకు గూగుల్ గ్రోత్ అవార్డు

### లండన్‌లో అవార్డు స్వీకరించిన ఎండి శ్రీధర్ దన్నపనేని

**ప్రజాపక్షం/హైదరాబాద్:**ఆండ్రాయిడ్ ఎంటర్‌ప్రైజెస్ సొల్యూషన్ల విస్తరణ, సమీకృతంలో విశేషమైన సహకారం అందించినందుకు గూగుల్ నుండి టెక్టోరో కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిష్టాత్మక గ్రోత్ యాక్సిలరేటర్ అవార్డును అందుకుంది. లండన్‌లో జరిగిన ఆండ్రాయిడ్ ఎంటర్‌ప్రైజెస్ గ్లోబల్ పార్టనర్ సమ్మిట్ 2024లో ఈ అవార్డును టెక్టోరో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ దన్నపనేని అందుకున్నారు. టెక్టోరో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ దన్నపనేనిమాట్లాడుతూ గ్రోత్ యాక్సిలరేటర్ అవార్డును అందుకోవడం గర్వంగా ఉంది. ఈ గుర్తింపు మా అంకితభావంతో కూడిన బృందం యొక్క కృషి, పట్టుదల, ఆండ్రాయిడ్ అడాప్షన్ను డ్రైవింగ్ చేయడంలో ఎడతెగని మా శ్రమకు, సాధనకు నిదర్శనం.ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత ఆండ్రాయిడ్ కస్టమర్ అనుభవం, కార్యాచరణ సామర్థ్యం బలమైన భద్రతపై దృష్టి ఈ మైలురాయిని సాధించడంలో కీలకమైనవని అన్నారు. మా భాగస్వాముల పురోగతికి నిబద్ధతతో పని చేస్తామని శ్రీధర్ చెప్పారు. మా సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు అత్యాధునిక ఏ ఐ సాంకేతికతను తాము వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ అవార్డు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.

## ప్రజావాణిలో 575 దరఖాస్తులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:**ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందచేశారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 575 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 185, హౌసింగ్ కు సంబంధించి 64 దరఖాస్తులు, వినియోగ దారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖలకు సంబంధించి 50, పంచాయతి రాజ్, గ్రామిణాభివద్ధి శాఖకు సంబంధించి 43, హోం శాఖకు సంబంధించి 42 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 191 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించండం తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# పోరాట యోధుడు జయశంకర్

### ప్రొఫెసర్ జయశంకర్‌కు తెలంగాణ సమాజం నివాళి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ సిద్ధాంతకర్తప్రొఫెసర్‌జయశంకర్‌కు తెలంగాణ సమాజం ఘన నివాళ్లి అర్పించింది. జయశంకర్ వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు పూలామాలాలు వేసి శ్రద్ధాంజలి ఘంటించారు. జయ శంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. అదేవిధంగా పలువురు మంత్రులు జయశంకర్‌కు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్, సిపిఐ, టిజెఎస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలతోపాటు వివిధ ప్రజా సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయసంఘాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళ్లు అర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధుంభవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్‌కు



సిపిఐ శ్రేణులు ఘనంగా నివాళ్లు అర్పించారు. తెలంగా వాదాన్ని పునికిపుచ్చుకుని తుది శ్వాస వరకు పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన చిరకాల స్వప్నంగా ఉద్యమించిన మహా నేత ప్రొఫెసర్ జయశంకర్ అని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండ రామ్ కోనియాడారు. తెంగాణనే స్వప్నంగా, శ్వాసగా మూడు తరాల తెలంగాణ ఉద్యమకారులకు ప్రేరణగా నిలిచిన మహా మనిషి ప్రొఫెసర్ శంకర్ అంటే మాజీ మంత్రి కెటిఆర్ కొనియాడుతూ నివాళ్లు అర్పించారు.

**ప్రజల గుండెల్లో చిరస్థాయి నిలిచిన జయశంకర్: సిఎంరేవంత్‌రెడ్డి**

ప్రొఫెసర్ జయశంకర్ తన తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్లాఘి ంచారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సిఎంకొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన చిత్ర పటానికినివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజలను జాగృతం చేయటంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో సమున్నతమైనదని శ్లాఘించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి రోజుల్లోనే ప్రొ. జయశంకర్ స్వగ్రామం అక్కంపేటని రెవిన్యూ విలేజ్ గా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

## యోగా నిత్య జీవితంలో భాగం కావాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోనిలైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాజోనల్ ట్రైనింగ్ సెంటర్ క్యాంపస్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ ఏడాది 'స్వయం,సమాజం కోసం యోగా' అనే థీమ్ నిర్వహించిన ఈ వేడుకలకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ పోలీస్ సూపరిన్‌టెండెంట్ నరసింహాచారి,యోగ గురువు కరుణాకర్,రీజినల్ మేనేజర్ జిబివి రామయ్య, శిబిరం. సీనియర్ అధికారులు, కె. థామస్, రాజీబ్ బిస్వాస్, జి. మధుసుధన్, శ్రీ ప్రమోద కుమార్ సాహూ, ఆర్. శరవణన్ తదితరులు పాల్గొన్నారు.జిబివి రామయ్య మాట్లాడుతూ నిత్య జీవితంలోయోగభాగంకావాలన్నారు.అన్ని వయసుల ఉద్యోగులు, పిల్లలు కార్యాలయాలు అందరూ సులభంగా అనుసరించడం ద్వారా ఆరోగ్యాన్నిపెంపొందించుకోవచ్చానిసూచించారు.

## తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారుడు

### ప్రొఫెసర్ జయశంకర్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి నివాళి



**ప్రజాపక్షం /హైదరాబాద్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ తెలంగాణవాదాన్ని పునికిపుచ్చుకుని రాష్ట్ర సాధన కోసం తుదిశ్వాస వరకు పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఇందు కోసం జెఎసితో పాటు టిఆర్‌ఎస్, కాంగ్రెస్, సిపిఐ తదితర అన్ని పార్టీలను సమన్వయపరుస్తూ తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించారని ఆయన కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి చాడ వెంకట్ రెడ్డి, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి ఎ.గోవిందరావు, సిపిఐ శాసనసభాపక్ష కార్యాలయ కార్యదర్శి వి.శ్రీనివాసమూర్తి, బోడ అంజయ్య తదితరులు నివాళులర్పించారు. చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో గత పదేళ్లలో బిఆర్‌ఎస్ సర్కార్ విఫలమైందని, సిఎం కెసిఆర్ మాటలకే పరిమితమయ్యారే తప్ప చేతలు లేవని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తరువాత నీళ్లు, నిధులు, నియామకాలపై నిర్ణయాలను అమలు చేయనట్లయితే తెలంగాణ రాష్ట్ర తెచ్చుకుని వృధా అని ప్రొఫెసర్ జయశంకర్ అన్నారని చాడ వెంకట్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం తెలంగాణాలో ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేసి నెరవేర్చాలని, నిత్యం ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుని ఆత్మగౌరవ, ప్రజాస్వామ్యబద్ధమైన పాలనను కొనసాగించాలని చాడ వెంకట్‌రెడ్డి కోరారు. తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు అసెంబ్లీలో నీళ్లు, నిధులు, నియామకాలపై వేసిన ప్రశ్నకు సంబంధించిన వివరాలు, రుజువులను సిద్ధిపేట ప్రజాగర్జన సభలో ప్రొఫెసర్ జయశంకర్ గుర్తు చేయడం తెలంగాణ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. జయశంకర్ సేవలు అపూర్వమని కొనియాడారు.

## సింగరేణిని బతికించండి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తక్షణమే ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి సింగరేణి సంస్థను బతికించాలనిబిఆర్‌ఎస్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను చంపడానికే ప్రజలు బిజెపికి ఎనిమిది ఎంపిలను గెలిపించారా? అని నిలదీశారు.కేంద్రం ప్రవేశపెట్టిన ఖనిజ, గనుల 2015 బిల్లుకు బిఆర్‌ఎస్ మద్దతునిచ్చిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు.హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో ఖనిజ, గనుల 2015 బిల్లును ప్రధాని మన్మోహన్ సింగ్‌ఆధ్వర్యంలో 2011లోనే ప్రవేశ పెట్టిందని, యుపిఎ హయంలో స్టాండింగ్ కమిటీ సూచనల మేరకు తీసుకొచ్చిన బిల్లునే బిజెపి ప్రభుత్వం ఆర్డినెన్స్ రూపంలో తీసుకొచ్చిందని వివరించారు.ఈ బిల్లుకు బిఆర్‌ఎస్ మద్దతు ఇచ్చిందనడం అర్థరహితమని, భట్టి విక్రమార్క తన బేషరతుగా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సెక్షన్ 17 ఏ కింద బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి రిజర్వ్ చేయవచ్చని, గతం లో సిఎం కెసిఆర్ సింగరేణి పై కేంద్రానికి రాసిన లేఖనే ఇప్పుడు సిఎం రేవంత్ ప్రామాణికముగా తీసుకోవాలని సూచించారు. సింగరేణి బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి వేలం నుంచి దారి మళ్లించేందుకే..

### కాంగ్రెస్‌లో ఎంఎల్‌ఏల చేరికపై కెటిఆర్ వ్యాఖ్య

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** సింగరేణిపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నుంచి తెలంగాణ ప్రజల అటెన్షన్ను డైవర్ట్ చేసేందుకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఇంటికెళ్లి ఫిరాయింపుల డ్రామాకి సిఎం రేవంత్ రెడ్డి తెర లేపారని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. గనుల వేలంలో పాల్గొన్న బిజెపి, కాంగ్రెస్‌లను తెలంగాణ క్షమించదన్నారు. ఈ రెండు జాతీయ పార్టీలకు ఓటు వేసి గెలిపిస్తే, తెలంగాణ జాతి ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. సింగరేణికి మరణశాసనం రాస్తున్న వేలంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కల పాల్గొనడం బాధాకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సింగరేణి గనుల వేలాన్ని వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు వ్యతిరేకించడం లేదని కెటిఆర్ ప్రశ్నించారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకు కేంద్రం నేరుగా కేటాయించాలనీ మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆశ్చర్యకరంగా మౌనం వహించడం అనేక ప్రశ్నలకు తావిస్తుందన్నారు. గనుల వేలం విషయంలో మారిన తమ వైఖరిని ప్రజలకు వివరించాలని, దీని వెనుక ఉన్న ఒత్తిడిలు ఏంటో ప్రజలకు తెలియజేయాలని కిషన్ రెడ్డికి కెటిఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ గనుల వేలం ద్వారా అంతిమంగా మొత్తం సింగరేణి సంస్థ ప్రైవేట్ పరం అవుతుందని, పెట్టుబడుల ఉపసంహరణకు దారితీస్తుందనే అంశాన్ని రేవంత్ రెడ్డి అంగీకరిస్తారో



లేదో తెలపాలన్నారు. గుజరాత్ ఒరిస్సా మాదిరే తెలంగాణలోని ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి గనులను కేంద్ర ప్రభుత్వం ఎందుకు కేటాయించడం లేదని కెటిఆర్ ప్రశ్నించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించలేక పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం పైన జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించకుండా సంతోషంతో చిరునవ్వులు చిందిస్తూ ఇద్దరు మంత్రులు పాల్గొనడం వారికి తెలంగాణ రాష్ట్రం పైన ఉన్న ప్రేమను సూచిస్తుందని ఎద్దేవా చేశారు. తొమ్మిదేళ్ల నుంచి తెలంగాణ సహజ సంపదను తమ పార్టీ సర్కారు కాపాడితే కాంగ్రెస్ బిజెపిలు వాటిని చెరబడుతున్న ఈ గనుల వేలం సందర్భాన్ని తెలంగాణ చరిత్ర ఎన్నటికీ క్షమించదన్నారు.

## వేలంలో శ్రావణి బ్లాక్ ఉందా? తీసేశారా...

### మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బొగ్గు గనుల వేలం పాట నుంచి శ్రావణి బ్లాక్ ఉన్నదా? తీసేశారా? స్పష్టం చేయాలని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రావణి బ్లాక్ ను వేలం నుంచి తీసేయాలన్నారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బిఆర్‌ఎస్‌ను వీడడం దురదృష్టకరమన్నారు. హైదరా బాద్‌లోని తెలంగాణభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ కిషన్‌రెడ్డికి ఎన్ని పదవులు వచ్చినా తెలంగాణ కు చేస్తున్నదేమీ లేదని, మొదటి నుంచి కూడా బిజెపి తెలంగాణ రాష్ట్రాన్నినట్టేటముంచే పనిచేస్తోందని దుయ్య బట్టారు.డిప్యూటీ సిఎం భట్టి మాటలకు, చేతలకు పొంతన లేదన్నారు. బిజెపి, కాంగ్రెస్ మేక తోలు కప్పుకున్న పులుల్లా వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు. శ్రావణి బ్లాక్ అంశంపైన తాము త్వరలోనే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. ఛత్తీస్ ఘడ్ తో విద్యుత్ ఒప్పందం వల్ల ఎవరో చెబితే ఆరు వేల కోట్ల రూపాయల నష్టం అని రాశారని,ఇది తప్పు అని తాము వివరణ ఇస్తే దీనిని మీడియా ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రశ్నించారు. కృష్ణా ప్రాజెక్టులను కెఆర్‌ఎంబికి అప్పగించకుండా, పదేళ్లు కెసిఆర్ అడ్డుపడ్డారని,



బి ఆర్ ఎస్ అసెంబ్లీ లో బయట పోరాడిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం తోక ముడిచింది కెసిఆర్ తెలంగాణ హక్కులపైన ఎపుడూ తన వైఖరి మార్చుకోలేదని, భట్టి విక్రమార్క పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్. బిజెపి కూడబలుకొని డ్రామాలుఆడుతున్నాయా?మండిపడ్డారు.

**పోచారం బిఆర్‌ఎస్‌ను వీడడం దురదృష్టకరం**

బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ పోచారం శ్రీనివాస్ రెడ్డి బిఆర్‌ఎస్ ను వీడటం దురదృష్టకరమని, ఆయన ఏం ఆశించి కాంగ్రెస్ లోకి వెళ్లారో తెలియదని జగదీష్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత కూడా కెసిఆర్‌కు పోచారం ధైర్యం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. స్వయం గా పోచారం ఎన్నో సార్లు కెసిఆర్ గొప్పతనాన్ని కొనియాడారని తెలిపారు. బిఆర్‌ఎస్‌కు ఇలాంటి ఒడి దొడుకులు కొత్తకాదని, 2001 నుంచి ఇలాంటివి ఎన్నో చూస్తున్నామని జగదీష్ రెడ్డి తెలిపారు.

# అత్యాధునిక సాంకేతికత, యంత్రాలతోనే.. రైస్‌మిల్లింగ్‌లో నంబర్‌వన్




### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 16వ అంతర్జాతీయ రైస్ అండ్ గ్రెయిన్స్ టెక్ ఎక్స్‌పో ప్రారంభం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రైస్ మిల్లింగ్ పరిశ్రమలో దేశంలోనే నంబర్ వన్ స్థానానికి ఎదగాలంటే అత్యాధునిక సాంకేతికత, యంత్రాలను అందిపుచ్చుకోవాలని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 16వ అంతర్జాతీయ రైస్ అండ్ గ్రెయిన్స్ టెక్ ఎక్స్‌పో 2024ను ఆయన ప్రారంభించారు. ఈ ఎక్స్‌ఫోలో ఏర్పాటు చేసిన 120 స్టాళ్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైస్ మిల్లింగ్, నాణ్యమైన బియ్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడానికి రైస్ మిల్లర్లకు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రభుత్వ వ్యూహాన్ని మంతిర ఈ సందర్భంగా వివరించారు, మెరుగైన ఇంధన సామర్థ్యం, అధికనాణ్యత గల బియ్యం ఉత్పత్తి కోసం సాంకేతికత అఫ్‌గ్రేషన్‌పై దృష్టి సారిచాలన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రిగా కోదాడ, హుజూరునగర్ 6 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి నల్గొండ నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన తనకు రైస్ మిల్లింగ్ సంఘంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పారు. 'మీ సమస్యలు నాకు తెలుసు,' వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో రైస్ మిల్లింగ్ ప్రధాన పరిశ్రమగా గుర్తించి, 2 నుంచి3 లక్షల మంది నైపుణ్యం, నైపుణ్యం లేని కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నామని, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ ప్రోత్సాహం, పారదర్శకత ఉంటుందని హామీ ఇచ్చారు. 'మెరుగైన సాంకేతికత మరియు తక్కువ శక్తి వినియోగంతో ఉత్పత్తి చేయబడిన బియ్యం నాణ్యతను గణనీయంగా మెరుగుపర్చవచ్చాన్నారు. మిల్లింగ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలు వంటి సమస్యలను చురుగ్గా పరిష్కరిస్తామని, వాటాదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్), వరి కేటాయింపులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం సూచించిన వ్యవస్థలకు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. తెలంగాణలో ఉత్పత్తి చేసే వరి వంగడాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎగుమతి అనుమతులు పొందేందుకు మిల్లర్లకు అండగా ఉంటామన్నారు. పేదల కోసం అందిస్తున్న ఉచిత బియ్యాన్ని పక్కదారి పట్టించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. దాన్యం సేకరణలో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధ్యాన్నిసేకరించామని, ఈ వాన కాలంలో సుమారు 1.7 కోట్ల టన్నుల చేరి అవకాశం ఉందన్నారు, తద్వారా'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా తెలంగాణ ఘనత సాధించే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ చెప్పారు.

## గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తాం : సీతక్క



**ప్రజాపక్షం/హైదరాబాద్:** గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. 'మహిళా శక్తి' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి హైదరాబాద్‌లోని డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు 'మహిళా శక్తి క్యాంటిన్ల'ను మంత్రి సీతక్క శుక్రవారం ప్రారంభించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని, దేశానికే ఆదర్శంగా నిలవాలని మంత్రి సీతక్క, సిఎస్ శాంతికుమారి ఆకాంక్షించారు. ప్రతి ఇంటి అమ్మచేతి వంటలా మహిళా శక్తి క్యాంటిన్లు నాణ్యతకు మారుపేరుగా నిలవాలని, పల్లె రుచులు, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సాంప్రదాయ ఆహార పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో 151 మహిళా శక్తి క్యాంటిన్లు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు బిజినెస్ మోడల్స్‌ను గుర్తించిందన్నారు. ఇందులో ప్రధానమైన ఆధార్ కేంద్రాలు, మీ సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలకు ప్రభుత్వం అన్నిరకాల ప్రోత్సాహకాలు అందించడంతో పాటు, వడ్డీలేని రుణ సౌకర్యం కూడా కల్పిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న, పంచాయతిరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, తదితరులున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ప్రజా పనులు (R&B) శాఖ
"e"Procurement Tender Notice No. 01/2024-25 | టెండర్ నోటీసు | తేదీ: 14.06.2024
క్ర.సం.: 1, NIT No. EE/R& B/MNCL/1/1/2024-25, తేదీ: 14.06.2024. పని పేరు: మంచిర్యాల జిల్లాలో ఇందారం నుండి కుందారం రోడ్ కి.మీ.0/900 నుండి 14/300 కాలానుగుణ పునరుద్ధరణ. అంచనా విలువ: రూ.10.00 లక్షలు, కాలపరిమితి: 1 నెల. (ఉప పని: రహదారి భద్రతా జోక్యాలను అందించడం). క్ర.సం.: 2, NIT No. EE/R& B/MNCL/1/2/2024-25, తేదీ: 14.06.2024. పని పేరు: మంచిర్యాల జిల్లాలో కాజీపేట-బల్హార్ష సెక్షన్‌లోని బెల్లంపల్లి-మందమర్రి మధ్య మూడవ బిజి లైన్ నిర్మాణం-ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి నెం.165-ఎ వద్ద 2 లేన్ల ROB నిర్మాణం. (కోల్ బెల్ట్ రోడ్డు శ్రీరాంపూర్-మందమర్రి రహదారి (MDR) కిమీ.18/8-10వద్ద). అంచనా విలువ: రూ. 6.50 లక్షలు, కాలపరిమితి: 1 నెల. (ఉప పని: శ్రీరాంపూర్ వైపు జంక్షన్ అభివృద్ధిని అందించడం). బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ ప్రారంభ మరియు ఆఖరి తేది మరియు సమయం: 18.06.2024న మ.3.00గం.ల నుండి 25.06.2024న మ.3.00గం.ల వరకు. బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 25.06.2024న మ.3.30గం.ల వరకు, సాంకేతిక బిడ్ ప్రారంభ తేదీ: 25.06.2024న సా.4.00గం.లకు, ఇ.ఇ. సంప్రదించు పేరు మరియు చిరునామా: ఇ.ఇ., (R& B) డివిజన్, మంచిర్యాల, ఫోన్ నెం. 08736-252098, మరిన్ని వివరాలకు https://eprocurement.telangana.gov.in/ ను చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R& B), డివిజన్: మంచిర్యాల.
DIPR R.O. No. : 143-DP/CL/ADVT/1/2024-25 Date: 21-06-2024

# బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్






**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సింగరేణి గనులను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటాపలుకుల రమేష్ అన్నారు. శుక్రవారం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ ఆ వేలానికి వ్యతిరేకంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనులు, డిపార్ట్మెంట్స్ భూపాలపల్లి జివిఎం ఆఫీస్ ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకమని, తెలంగాణ పౌరుడైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇదే తెలంగాణ మణిహారం అయిన సింగరేణిని వేలం వేయడం అనేది దారుణం అని, బడా పారిశ్రామిక వేత్తలకు తొత్తుగా అంబానీ, అదానీకి కట్టపెట్టడానికే 4 నల్ల చట్టాలు చేశారని, సింగరేణి సంస్థను కాపాడటానికి కార్మిక వర్గం, ముఖ్యంగా యువ కార్మిక సోదరులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసే పోరాటంలో ముందుండాలని, సంస్థ భవిష్యత్తు యువ కార్మికుల చేతిలో ఉందనీ కావునా యువత సంస్థను కాపాడటంలో చురుకైన పాత్ర వహించాలని కోరారు. అనంతరం సింగరేణి జిఎం మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టంట్ బ్రాంచ్ సెక్రటరీలు ఎం.విజేందర్, జి.శ్రీనివాస్, ఎండీ.ఆసిఫ్ పాషా, మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ ఇంఛార్జి టి.రాంచందర్, బ్రాంచ్ కమిటీ నాయకులు ఎన్.చంద్రమౌళి, అన్ని గనుల, డిపార్ట్మెంట్స్ పిట్ సెక్రటరీలు,అన్ని గనుల సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, షిఫ్ట్ ఇంఛార్జిలు, అసిస్టంట్ షిఫ్ట్ ఇంఛార్జిలు,మహిళా కార్మిక సోదరీమణులు,కార్యకర్తలు,కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భూపాలపల్లి ఏరియాలో...**

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి 2 గని మీద బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. అట్లాగే కేటీకే 5 గని ధర్నా కార్యక్రమానికి పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షత వహించారు. తదనంతరం మాతంగి రామచందర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్, ఎండి ఆసిఫ్ పాషా బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ మాట్లాడుతూ నేడు హైదరాబాదులో జరగబోయే బొగ్గు గనుల వేలంపాటలో మన సింగరేణి బొగ్గుబ్లాకులు మన సింగరేణికి కేటాయించాలని, రాబోయే రోజుల్లో మన సింగరేణి తల్లిని కాపాడుకోవడానికి అవసరమైతే సమ్మెకు సిద్ధంగా ఉండాలని కార్మికులను కార్మికులకు పిలుపునిచ్చారు. తదనంతరం కార్మికులందరూ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలంటూమేనేజర్ కార్యాలయం వద్దకు ఐకమత్యంతో నినాదాలు ఇస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణమూర్తి, రాజేందర్, రాయమల్లు, తిరుపతి రెడ్డి, రమేష్ , రామన్న, సుధాకర్ వంశీకృష్ణ, కొండపల్లి శ్రీను, సాధకర్ మున్షీ పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి : ఎఐఎస్ఎఫ్ డిమాండ్




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ అధిక ధరలకు విక్రయిస్తున్న శ్రీ చైతన్య విద్యసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో చైతన్య స్కూల్‌కు సంబంధించి ఏలాంటి పర్మిషన్ లేకుండా పుస్తకాల అమ్మక కేంద్రం వద్ద పుస్తకాలు, యూనిఫాంలను పట్టుకొని స్టోర్ ముందు ధర్నా నిర్వహించారు. విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు పుస్తకాల అమ్మకంలో బిల్లులు సక్రమంగా లేకపోవటం, ప్రభుత్వ పాఠ్యపుస్తకాల సీరిస్ కాకుండా, శ్రీచైతన్య స్కూల్ పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న స్టోర్‌ను తాళం వేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంగేం మధు, వేల్పుల ప్రసన్నకుమార్, బానోతు నవీన్, సిద్దుల సుమన్, చట్ల సమ్మయ్య, రాకేశ్, రమేశ్, ఆదిత్య, వెంకట్ , అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలం

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** నీట్ పేపర్ లీక్ కావడంతో సిపిఐ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న మాట్లాడుతూ మే5న జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో లక్షలాది విద్యార్థుల జీవితాలు బజారున పడ్డాయని విమర్శించారు. ఈ స్కామ్‌ని వెంటనే సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకున్నవారిని కఠినంగా శిక్షించాలన్నారు. నీట్ పరీక్షను సక్రమంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంగలపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, నగేష్, వెంకటాద్రి, నాగరాజు, ఆదిలక్ష్మి , సఖి, నీల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం : కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మెరుగైన విద్యను పేద విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్‌ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, గుణాత్మక విద్య అందించడంపై స్టేషన్ ఘనపూర్ శాసనసభ నియోజకవర్గ స్థాయిలో జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి పాఠశాలను ఎంఎస్‌ఓలు, ఎంఎన్‌ఓలు సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశీలించాలని మిగిలిన మరమ్మత్తుల పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని 7 మండలాల వారీగా ఏడు అంశాలలో ఏడు మండలాల నుంచి ఒక్కొక్క పాఠశాల చొప్పున ఏడు బడులను ఎంపిక చేసి ఉత్తమ పాఠశాల పురస్కారాలను అందజేస్తామని మొదటి పురస్కారానికి రూ.25లక్షలు, ద్వితీ య కింద రూ.15లక్షలు, తృతీయ కింద రూ.10లక్షల నగదు అందించి ఆ నగదును పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాలన్నారు.అందరు సమన్వయంతో పనిచేసి వచ్చే పది ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీఈవో రాము, మండలాల ప్రత్యేక అధికారులు, మండల నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక, శారీరక ఆరోగ్య రక్షణకు యోగా

హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** మానసిక, శారీరక ఆరోగ్య రక్షణకు యోగా దివ్య ఔషదంలాంటిదని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. అనారోగ్యాలతో ఇబ్బందులు పడే మనుష్యులకు యోగా ప్రకృతిసిద్దమైన శక్తిని అందిస్తుందని అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఆయుష్, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారధా దేవితో పటు జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, ఆయుష్ ఆర్జేడి రవి నాయక్, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి :** తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనే యోగా అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ పట్టణంలోని ఓసీటి స్టేడియలోని నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువజన క్రీడల ఆయూష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డిసిఓ సంజీవరెడ్డి, డిపిఆర్ఓ ఎండి ఆయూబ్‌అలీ, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయల్, డివైఎస్ఓ సత్యవాణి, జీఎం ఇండస్ట్రీస్ నర్సింహమూర్తి, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలకృష్ణ, ఎన్‌వైకె కోఆర్డినేటర్ అన్వేష్, ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, డిసిఎస్ఓ శివప్రసాద్‌రెడ్డి, మెప్మా డిసిఎం రేణుక, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నీట్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ డిమాండ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా౹౹ మైనంపల్లి రోహిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎఐసిసి పిలుపుమేరకు నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ మాజీ శాసన సభ్యులు మదన్‌రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు, చిలుముల సుహాసిని రెడ్డి, హాజరయ్యారు. మెదక్ ఎంఎల్ఎ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్ పరీక్షా పత్రం లీకేజీపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మతాల పేరుతో బిజేపి పార్టీ రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, ఉప్పల రాజేష్, న్యాయవాది జీవన్ రావ్, బొజ్జ పవన్, పబ్బతి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, ప్రశాంత్ రెడ్డి, సిద్దిరాములు, ఆవుల గోపాల్ రెడ్డి, సాప సత్యనారాయణ, రాజిరెడ్డి,గంగా నరేందర్, మనోజ్, పరుశురాం గౌడ్, లక్కరు శ్రీనివాస్, శేరి మహేందర్ రెడ్డి, సర్దన బాలకిషన్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మేడి కళ్యాణి మదుసూదన్, షమీ, దాయర లింగం, హరిత, ఎస్.డి. జ్యోతి క్రిష్ణ, లక్ష్మినారాయణ గౌడ్, బొద్దుల రుక్మిణి క్రిష్ణ,సుప్రబాత్ రావ్, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ప్రారంభం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి మండలం ఫలల్వాది డబుల్ బెడ్ రూమ్ కాలనీలో 100కెఎల్ కెపాసిటీ వాటర్ ట్యాంక్‌ను డిఎంఎఫ్ టి నిధుల ద్వారా రూ. 15 లక్షలతో నిర్మించిన ట్యాంకును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. పెరుగుతున్న కాలనీల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ట్యాంకులను నిర్మించి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మేన్ పట్నం మాణిక్యం కాసాల బుచ్చిరెడ్డి జడ్పీటీసీ సునీత మనోహర్ గౌడ్ ,మాజీ జడ్పీటీసి మనోహర్ గౌడ్, పట్నం రవితేజ ఏఈఎంపిడిఓ సంగన్న గొల్లరాజు సాయన్న డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు తదితరులుపాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నిర్మూలన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులను నిర్మూలించవచ్చునని 40వ డివిజన్ కార్పొరేటర్ మారుపల్ల రవి అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో సందర్భంగా కొత్త కుమ్మర వాడల్లోని ఖాళీ స్థలంలో మురుగునీరు నిలిచి ఉన్న నీటిలో మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి గుంతలలో ఆయిల్ బాయిల్ వేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఖాళీ స్థల యజమానులు వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకొని గుంతలలో మొరం నింపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్, హెల్త్ అసిస్టెంట్ శివకుమార్, స్థానికులు, ఆవునూరి కృష్ణమూర్తి, ఆవునూరి సునీత, వరలక్ష్మి , యాకూబ్, బి సిబ్బంది, ప్రదీప్, సరిత, కిరణ్, అనిల్, కుమార్, నాగరాజులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా అందిస్తారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో ప్రొఫసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విద్యార్థి విద్యార్థినీలకు పుస్తకాలు, వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయిన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి ఎమ్మెల్యేని శాలువాతో ఘనగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందం, ఏపీపీ చైర్మన్లు జ్యోతి, మాధవి, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ, ఉపాధ్యాయులు ఎంఈఓ ఎంపీడీవో ఎమ్మార్వో ఎంపీటీసీ పిఎస్సిఎస్ డైరెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనే లక్ష్యంగా జీవించిన జయశంకర్

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** తెలంగాణ సాధనే లక్ష్యంగా జీవించిన మహనుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా హన్మకొండలోని ఏకశిల పార్కులో జయశంకర్ విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాంతం తెలంగాణ సాధన లక్ష్యంగా బతికిన మహనుభావుడు జయశంకర్ అని కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. తుది శ్వస వరకు తెలంగాణ కోసమే జీవించారని ఆయన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ కుమార్ యాదవ్,మాజీ కార్పోరేటర్లు వీరగంటి రవిందర్,మాధవిరెడ్డి, చీకటి ఆనంద్,నలుబోల సతీష్, డివిజన్ అధ్యక్షులు వల్లపు రమేష్, ఆంజనేయులు, గుంటి స్వప్న, సురేందర్,సింగారపు రవి ప్రసాద్, తాళ్లపల్లి మేరి,కోడిపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్ ప్లాంటేషన్ పనులు ప్రారంభించరూ!

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** చెరువు కట్టలపైన బండ్ ప్లాంటేషన్ పనులను ప్రారంభించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన విభాగ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కమిషనర్ శుక్రవారం వరంగల్ పరిధి క్రిస్టియన్ కాలనీలో గల నర్సరీ, గొర్రెకుంట ప్రాంతంలో గల కట్టమల్లన్న చెరువు, ఎనుమాముల ప్రాంతంలో గల ముసలమ్మ కుంట ప్రాంతాలలో పర్యటించి బండ్ ప్లాంటేషన్ కార్యాచరణ ప్రణాళికను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ క్రిస్టియన్ కాలనీ నర్సరీని పరిశీలించి పెంచబడుతున్న మొక్కలు, నిల్వ స్థితి గతులు అడిగి తెలుసుకొని మొక్కలు, నిల్వ స్థితి గతులు అడిగి తెలుసుకొని మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉండాలని అన్నారు. నగర పరిధిలో కుంటలు, చెరువులు ఆక్రమణకు గురికాకుండా కట్టలపైన మొక్కలను పెంచాలని అందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## 465 పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి

కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై మండలాల వారిగా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జిల్లాలో 814 పాఠశాలల కాను ఇప్పటివరకు 465 పాఠశాలల పనులు పూర్తి చేసినందుకు 16 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా 349 పాఠశాలల్లో చేపడుతున్న పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు పనులు పూర్తికాగానే ఎస్టిమేట్ జనరేట్ చేయాలన్నారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకను పాఠశాలల్లో మొదలుకాని స్కూళ్లను విజిట్ చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం ఈఈలకు సూచించారు. ఈ నెలాఖరులోగ పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కెజివిబి, మోడల్ స్కూల్‌లో సైతం ఈ పథకంలో కావాల్సిన పనులు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. ఈసమావేశంలో డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఇంజనీరింగ్ విభాగాలు , ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ , ఈడబ్లుఐడిసి ఈఈ, డిఈ, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం రాస్తారోకో



**ప్రజాపక్షం/రామాయంపేట ;** రామాయంపేట పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇల్లులేని నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంతో పాటు బస్టాండ్ వద్ద రాస్తారోకో చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్లను పూర్తి స్థాయిలో పంపిణీ చేయలేదని ఖాళీగా ఉన్న 56 ఇండ్లను తమకు కేటాయించాలని కోరుతూ రోడ్డుపైకి వచ్చి నిరసనకు దిగారు. గురువారం కొందరు ఇళ్ల తాళాలు పగులగొట్టడం చర్చనీయాంశమైంది. అధికారులు స్పందించి అర్హులైన వారికి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు




**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** గిరిజన ప్రాంతాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, స్వయం ఉపాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్‌పి శబరీష్, ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌లతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్య, వైద్య, తదితర సదుపాయల వివరాలను అధికారులను జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యూల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డి, ఐటిడిఏ అసిస్టెంట్ ఏపిఓ వసంతరావు, డిఎంహెచ్ఓ అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ : సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబరి హెచ్‌ఈ చాంగ్ జే–బోక్ బృందం. చిత్రంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## 26న మున్సిపల్ మజ్దూర్ యూనియన్ వార్షికోత్సవం



ప్రజాపక్షం/హైదరాబాద్ : కార్మికుల న్యాయమైన హక్కుల కోసం ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవ్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ (ఐఎన్‌టియుసి అనుబంధం) వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ అన్నారు. ఈనెల 26వ తేదీన సంఘం వార్షికోత్సవాన్ని జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్‌తో కలిసి ఆదిల్ షరీఫ్ తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో ఆర్‌టిసి కార్మిక సంఘాల నేతల భేటీ



ప్రజాపక్షం /హైదరాబాద్ : ఆర్‌టిసి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో టిజి ఆర్‌టిసి, ఎస్‌డబ్ల్యూయు, ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు కె.రాజిరెడ్డి, డి.గోపాల్, ఇ.వినాయకరెడ్డి, బిఎస్‌రాజు, కె.రవీందర్‌రెడ్డి, కె.దశరత్ కలిశారు. క్యాబినెట్ మీటింగ్ నేపథ్యంలో సిఎంను కలిసి మెమోరాండం ఇచ్చారు. 2013 వేతన సవరణ బాండ్ల డబ్బులు మిగతా వారికి వెంటనే చెల్లించాలని, ఆర్‌టిసిలో యూనియన్లను అనుమతించాలని, విలీన కమీటీలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలని తదితర డిమాండ్లతో మెమోరాండం అందజేశారు. బడ్జెట్‌లో3శాతం నిధులను కేటాయించాలని, 2017 వేతన సవరణ అరియర్స్ డబ్బులు వడ్డీతో కలిపి 5సంవత్సరాలవి చెల్లించాలని కోరారు.కొత్తబస్సులను కొనాలనీ, కొత్త నియామకాలు చేపట్టాలని కోరారు. పాత టైమ్స్ స్థానంలో అప్‌గ్రేడ్ చేసిన కొత్త టైమ్స్ సప్లై చేయాలని, రిటైర్ అయిన వారికి తెల్లరేషన్ కార్డ్ ఇవ్వాలని కోరారు. ఆర్‌టిసి కార్మికులకు కూడా ఆసరా ఫెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు, మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు, రెగ్యులర్ ప్రాతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జైలులో మాజీ డిసిపిని కరిచిన పిల్లి

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టై చంచల్‌గూడ జైలులో ఉన్న మాజీ టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావును పిల్లి కరిచింది. దీంతో తీవ్ర రక్తస్రావమైన రాధాకిషన్‌రావును నారాయణగూడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన రాధాకిషన్‌రావును రిమాండ్ ఖైదీగా జైలులోని కృష్ణా బ్యారక్ తరలించారు. రాత్రి నిద్రిస్తున్న సమయంలో బ్యారక్‌లోకి చొరబడిన పిల్లి రాధాకిషన్‌రావుపై దాడి చేసి కరిచింది. అతను అరవడంతో జైలు సిబ్బంది అప్రమత్తమై బ్యారక్ తాళాలు తెరిచి జైలు అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం రాధాకిషన్‌రావును జైలుకు తరలించారు.

**వార్తల్లో వాస్తవం లేదు : సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్**
మాజీ డిసిపి రాధా కిషన్‌రావుపై వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. బ్యారెక్‌లోనే రాధాకృష్ణన్‌రావు క్షేమంగా ఉన్నాడు. రాధాకిషన్‌రావుకు పిల్లి కరిచిందని వస్తున్న వార్తలు అబద్ధం.. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన రాధాకృష్ణన్‌రావు జైల్లో క్షేమంగా ఉన్నాడు.

## మాతృ ఫౌండేషన్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వితరణ

తారకనాథ్ వర్ధంతిని 'యూనియన్ డే' గా నిర్వహణ



ప్రజాపక్షం/హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాస్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, దివంగత వై తారకనాథ్ 20వ వర్ధంతి సందర్భంగా 'యూనియన్ డే'గా నిర్వహించారు. ఎల్ సిపిసియూనిట్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో దివంగత వై తారకనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ సామాజిక బాధ్యతలో భాగంగా ఎస్‌బిఐఎస్‌యూహెచ్‌సి ఆధ్వర్యంలో అంధులకు, అనాథులకు సేవలందిస్తున్న సఫిల్‌గూడలోని మాతృ ఫౌండేషన్‌కు కూలర్లు, హాట్ ప్యాక్లు, కుక్కర్లు, కిరాణా వస్తువులతో పాటు బ్రెయిలీ లిపిలో వివిధ సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు, యుటిలిటీ వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజియన్, రీజినల్ సెక్రటరీ నాగభాస్కర్, ఎస్‌బిఐ ఎస్‌యూహెచ్‌సీ ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీధర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ, సికింద్రాబాద్ రీజియన్ ఆర్ శ్రీరామ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు 'దక్కన్ ఛాయ్'

ప్రజాపక్షం/హైదరాబాద్: టీ ప్రియులకు, నిరుద్యోగ యువకులకు ఇది శుభవార్త. శ్రేయ గ్రూప్ సంస్థ 'దక్కన్ భాయ్' వ్యాపారంలో కూడా ప్రవేశించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆ సంస్థ నిర్వాహకులు శ్రీనివాసరావు, వీరన్నలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిద్ర లేవగానే ప్రతి ఒక్కరు టీ తాగాలని అనుకుంటారని, ఎక్కడ రుచిగా దొరుకుతుందా అని ఎదురు చూస్తుంటారని, అలాంటి ఛాయ్ ప్రియుల కోసం దక్కన్‌ఛాయ్ ప్రవేశపెట్టామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ రామ్మోహన్, సాయిచరణ్, రాజేష్,సాయిరాం, రవిపాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలి : ఎంపిడిఒ



ప్రజాపక్షం/యాచారం : ప్రజా సమస్యలను పరిష్కరిండంలో అధికారులు ముందుండి పనిచేయాలని ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నల్ల వెల్లి గ్రామంలో వివిధ శాఖల అధి కారులతో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో ఎఎ సమస్యలున్నాయో అధ్యయనం చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎక్కడెక్కడా ఎ సమస్యలున్నాయనే విషయాలను గ్రామ ప్రజలు అధికారులకు వివరించారన్నారు. కరంటు, మిషన్ భగిరథ వాటర్ సమస్యను పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఉపాధి కూలీలందరికి పని కల్పించడానికి తమ వంతుగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి పతిగౌడ్, పంచాయతీ రాజ్ ఎఈ ఉస్మాన్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇల్లు ముట్టడి

నీట్ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్

విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి



ప్రజాపక్షం/హైదరాబాద్: నీట్ పరీక్షతో నష్టపోయిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటిని ముట్టడించాలని ఐక్య కార్యచరణ సమితి నిర్ణయించింది. విద్యార్థులకు న్యాయం చేయకపోతే కిషన్ రెడ్డి తన కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని తెలిపింది. హైదరాబాద్‌లోని ఒయులో శుక్రవారం ఐక్య కార్యచరణ సమితి నాయకులు ఎంఎల్‌సి బల్మూరి వెంకట్,(ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు), మూర్తి (ఎస్‌ఎఫ్‌ఐ. రాష్ట్ర అధ్యక్షుడు), నెల్లి సత్య(ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు), ఎస్.నాగేశ్వరరావు(పిడిఎస్‌యు యూనివర్సిటీల జాతీయ కోఆర్డినేటర్), పి.మహేష్(పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు), ఎం.అరుణ్‌కుమార్ (విజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు),. బోడా అనిల్ నాయక్(ఎపిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు), కోటా రమేష్(డివైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు), కల్లూరు ధర్మేంద్ర(ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి), కెవెస్ ప్రదీప్(పివైఎల్‌రాష్ట్ర అధ్యక్షుడు), ఎస్‌కె సలీం పాషా(వైజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు), రాజీవ్ రెడ్డి (యువజన కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్) రవి, (పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి) మాట్లాడారు. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, ఈ పరీక్ష నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ(ఎన్‌టిఎ) వ్యవరించిన తీరు కూడా పలు అనుమానాలకు తావునిస్తుందని విమర్శించారు. హర్యానాలో ఒకే సెంటర్‌లో 8మందికి టాప్ ర్యాంక్లు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరీక్షలు రాసిన చాలామంది విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు నీట్ పరీక్ష అవకతవకలపైన సుప్రీం కోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా చూడాలని కేంద్ర భూగర్భ, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని లిఖితపూర్వకంగా అపాయింట్‌మెంట్ కోరినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి ఆహ్వానం రాలేదని వారు మండిపడ్డారు.

## పేదలకు అండగా నిలబడిన వారే నిజమైన నాయకుడు

ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/షాద్‌నగర్ :పేదలకు అండగా నిలబడిన వాడే నిజమైన నాయకుడని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఫరూక్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బిఆర్‌ఎస్ నాయకులు చెరుకు శివ ఆధ్వర్యంలో చెరుకు ఈశ్వరమ్మ జ్ఞాపకార్థంగా నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో నిరు పేదలకు అండగా నిలబడే శివ లాంటి వ్యక్తులు యువకులు ప్రజలకు సేవలందించేందుకు ముందుకు రావాలని చెప్పారు. పార్టీలో క్రమ శిక్షణతోఉండి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించే వారికి భవిష్యతుల మంచి అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో శేఖర్, రుద్రవీణ పాఠశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్రం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాపక్షం/షాద్‌నగర్ : నీట్ పరీక్ష లీకేజీలపై సిబిఐ విచారణ జరిపించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో కేంద్రప్రభుత్వం చెలగాటం అడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని, ప్రశ్నపత్రం లీకేజీ విషయంలో బాధ్యులైన వారికి కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, చెన్నయ్య, అందేమోహన్, హరినాథ్ రెడ్డి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే కుట్ర

ప్రొఫెసర్ కోదండరామ్



ప్రజాపక్షం/షాద్‌నగర్: తెలంగాణ రాష్ట అభివృద్ధిని అడ్డుకునే కుట్ర జరుగుతుందని ఫోఫెసర్ కోదండరామ్ ఆరోపించారు. రాష్ట గవర్నర్‌గా నియమించేందుకు తెలంగాణ వ్యతిరేకులను తెరపైకి తీసుకవచ్చే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించక ముందు తెలంగాణ రాకుండా అడ్డుకున్న నాయకుడికి గవర్నర్‌గా పొందే అర్హత లేదన్నారు. తెలంగాణ ప్రజల అభిప్రాయం మేరకు తెలంగాణకు నూతన గవర్నర్‌గా నియమించాలని ఆయన వివరించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా టిజెఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ వాదులు, టీజేఏసీ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం ప్రభుత్వ పరిపాలనపై దృష్టిసాధించాలన్నారు. ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుకులంగా పరిపాలన చేస్తే తెలంగాణ రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ప్రభుత్వ పరిపాలన పై తెలంగాణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు అప్రమతంగా ఉండి తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్టం సాధించడం ఓ ఎత్తు అయితే ... రాష్టాని అభివృద్ధి చేయడం మరో ఎత్తని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ సాధించామని అహంకారంతో ధనిక రాష్టంగా ఉన్నా తెలంగాణ అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. నాయకులు ఎవ్వరూ శాశ్వతం కాదని, వారి అలోచనలు శాశ్వతంగా నిలిచిపోతాయని చెప్పారు.

**జయశంకర్‌సార్‌ను అవమానించిన కెసిఆర్‌కు గుణపాఠం**

ఫ్రొఫెసర్ జయశంకర్ సార్‌ను అవమానించిన కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం నేర్పించారని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపితగా జయశంకర్ సార్ ఆశయాలను నాశనం చేసిన కెసిఆర్‌ను ప్రజలే ఫాంహౌస్‌కు పంపారన్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకున్న వారు తప్పని సరిగా శిక్ష అనుభవించి తీరుతారన్నారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు జనార్దన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి



ప్రజాపక్షం/వనస్థలిపురం : యోగాతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఉంటుందని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ గాంధీ పార్క్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక, ఆధ్యత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రావు, ఉపేందర్‌రెడ్డి, ఎంకే గౌడ్, అశోక్, రవీందర్‌రెడ్డి, ఆనంతరెడ్డి, శ్రీశైలం, హనుమంత్‌రెడ్డి, శ్రీనివాస్, ఓంరెడ్డి, రాజేష్, ప్రభాకర్‌రెడ్డి, శరత్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకరయ్య గౌడ్, జైపాల్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించకుని యోగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి. వ్యాయామ ఉపాధ్యాయులు మహ్మద్ సాబెర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సురేశ్, భాగ్యజ్యోతి, సుజాత, స్వప్న, జాబిన్, అరుణజ్యోతి, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్ :** లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ప్రపంచ సంగీత దినోత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఆరోగ్య సలహాదారు డాక్టర్ పి.మురళికృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పాఠశాల యోగా శిక్షకులు కరుణాకర్‌రావు పాఠశాలలోని విద్యార్థులకు యోగాసనాలను చేయిస్తూ వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసఫ్ పసల మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగా అనేది ప్రధాన పాత్ర పోషిస్తుందని మనిషి మానసిక, శారీరక వికాసానికి యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు.

**నార్సింగి:** యోగ దివ్య ఔషధమని యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఏంజిఐటి కాలేజ్ లో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో యోగ చేశారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్స్ సునీత గణేష్, ఆదిత్య రెడ్డి, మేనేజర్ యోగేష్, కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కే.సుధాకర్‌రెడ్డి, ఫ్రొఫసర్ బాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు

బిఆర్‌ఎస్ నేతల విమర్శ

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంఎల్‌ఎలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. రాష్ట్రంలో వరసగా జరుగుతున్న సంఘటనలు పోలీసులపై విశ్వాసం సన్నగిల్లేలా చేస్తున్నాయని బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. చెంచు మహిళపై అత్యాచారం ఘటనలో బండి శివ అనే వ్యక్తి ప్రమేయం ఉన్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. తక్షణమే భాదిత మహిళకు రూ.50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో ఘటనలో కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లోనే మహిళా విషం తీసుకుని చనిపోయిందన్నారు. పోలీస్ ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి, భాద్యులైన స్థానిక పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో హోం, విద్య శాఖలకు మంత్రులు లేకపోవడం దురదుష్టకరమని ప్రవీణ్ కుమార్ అన్నారు. చెంచు మహిళపై వారం రోజుల పాటు అత్యాచారం జరుగుతున్నా పోలీసు వ్యవస్థ ఏం చేస్తున్నట్టు అని ఆయన ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్‌లో మహిళకు రక్షణ లేకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. శ్రీధర్‌రెడ్డి హత్య జరిగి 40 రోజులు అవుతున్నా దోషులను పట్టుకోలేదన్నారు. హైదరాబాద్‌లో 24 గంటల్లో ఐదు హత్యలు జరిగాయన్నారు. మెదక్‌లో మత కల్లోలాలు జరిగినా పోలీసులు చోద్యం చూశారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. శాంతి భద్రతల్లో వైఫల్యం చెందిన రేవంత్‌రెడ్డిని సిఎం పదవి నుంచి కాంగ్రెస్ అధిష్టానం బర్తరఫ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ డిఎస్‌పిని తక్షణమే విధుల నుంచి తప్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నా సిఎం దృష్టి రాజకీయాలపైనే ఉందని గువ్వల బాలరాజు ఆరోపించారు. చెంచు మహిళపై అత్యాచారం జరిగినా సిఎం స్పందించక పోవడం దురదృష్టకరమని విమర్శించారు. మహిళా కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు.

## భోజన ప్రియులు జాగ్రత్త..!

జీషాన్ రెస్టారెంట్‌లో కుళ్లిన, చికెన్, మటన్, మేక కాళ్లు స్వాధీనం చేసుకున్న అధికారులు

ప్రజాపక్షం/రాజేంద్ర నగర్ : ఓ రెస్టారెంట్‌లో కుళ్లిన బిర్యానీ సరాఫరా అని ఓ పత్రికలో వచ్చిన వార్త కథనంపై స్పందించిన బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ అధికారులు ఆకస్మీక తనిఖీలు చేపట్టారు. బిజెఎంసీ కమిషనర్ బి.శరత్ చంద్ర అధికారులతో కలిసి శుక్రవారం జీషాన్ రెస్టారెంట్‌ను తనిఖీ చేశారు. తనిఖీలో రెస్టారెంట్ నుంచి కుళ్లిపోయిన చికెన్, మటన్, పాయ తయారికి ఉపయోగించే మేక కాళ్లను సీజ్ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ బి.శరత్‌చంద్ర మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమానికి 10వేల రూ.ల జరిమానా విధించమన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవద్దని నాణ్యత లేకుండా పరిశుభ్రత పాటించని యెడల రెస్టారెంట్‌ను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. హోటళ్లు,రెస్టారెంట్ల యాజమానులు తప్పని సరిగా నాణ్యత కల్గిన ఆహారాన్ని వినయోగదారులకు అందించాలని, పరిశుభ్రతను కూడా కచ్చితంగా పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## యాజమాన్య నిర్లక్ష్యమే విద్యార్థి మృతికి కారణం : ఎఐఎస్‌ఎఫ్





ప్రజాపక్షం/తుర్కయంజాల్: నారాయణ కళాశాల యాజమాన్య నిర్లక్ష్యమే విద్యార్థి మృతి కారణమని రంగారెడ్డి జిల్లా ఎఐఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆరోపించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి కోహెడ నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి గిరీష్ కుమార్ కరెంట్ షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. విద్యార్థి మృతి విషయం తెలిసికొని ఎఐఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో నారాయణ జూనియర్ కాకశాల ముందు విద్యార్థి గిరీష్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. శివకుమార్, గ్యార క్రాంతినారాయణ మాట్లాడుతూ యాజమాన్య నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం అని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్ష్రేషియా ప్రకటించాలి వారు డిమాండ్ చేశారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు భద్రత ఇవ్వని ఇలాంటి కార్పోరేట్ కళాశాలలను వెంటనే సీజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశివర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, జిల్లా నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సాగు చేస్తున్న పంటల వివరాలు తప్పనిసరి నమోదు చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారిణి గీతారెడ్డి

ప్రజాపక్ష/షాబాద్ : సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పని సరిగా మండల వ్యవసాయ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి గీతారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్‌లో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జూన్ మొదటి మాసంలోనే వర్షాలు రావాడంతో విత్తనాలు నాటడం జరిగింది. మొక్కలు వచ్చినప్పటి నుండి వర్షాలు లేక ఎండిపోతున్నాయని జిల్లా వ్యవసాయ అధికారికి ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి గీతారెడ్డి మాట్లాడుతూ.. రైతులు అధైర్యపడకుండ వాతవరణ పరిస్థిలను గమనిస్తూ పంటలను సాగు చేయాలని సుచించారు. విత్తనాలు నాటే ముందు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లా అధికారిణి వెంట మండల ఎఈవో రాజేశ్వరి, రైతులు ఉన్నారు.



